www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 161 | హైదరాబాద్ | శుక్రవారం 29-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## సీఎస్ పదవీ కాలం పొడిగింపు

- ఉత్తర్వులు జారీ చేసిన డీవోపీటీ
- మరో 7 నెలలు సీఎస్‌గా రామకృష్ణ

**హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పదవీకాలం పొడిగిస్తూ డీవోపీటీ నిర్ణయం తీసుకున్నది. 31 మార్చి 2026 వరకు పదవీకాలం పొడిగించింది. ఈ మేరకు డీవోపీటీ గురువారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ మేరకు పదవీ కాలాన్ని పొడిగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నది. ఇదిలా ఉండగా ప్రస్తుత రామకృష్ణారావు పదవీ కాలం ఈనెల 31తో ముగియనున్నది. అయితే, ప్రభుత్వం మరో 7నెలలు రామకృష్ణారావును సీఎస్‌గా కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని ఇటీవల డీవోపీటీని కోరింది. ఈ నేపథ్యంలోనే పదవీ కాలాన్ని మరో 7 నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే..

## ఒలింపిక్ గేమ్స్‌పై రివ్యూలా

**వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే**
**రేవంత్ రివ్యూలతో కాలక్షేపం చేస్తున్నారన్న హరీశ్**

**రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ఫైర్**

**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మెదక్‌లో ఇద్దరు చనిపోయారని ఆరోపణ**



2

## వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా..?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు

**రోమ్ నగరం తగలబడుతుంటే**
**నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టు సీఎం తీరు**

**భారీ వర్షాలతో కామారెడ్డి పట్టణానికి**
**పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు**

**ప్రజలు కష్టాల్లో ఉంటే ఒలింపిక్స్, మూసీ సుందరీకరణపై సమావేశాలా అని ప్రశ్న**

**మరో నాలుగు రోజులు వర్ష సూచన ఉన్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపణ**



2

# ఇంకా వరద ముప్పు పోలేదు. అప్రమత్తంగా ఉండాల్సిందే

### వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే



**మెదక్ ఎస్పీ కార్యాలయంలో ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ**

**45 నిమిషాల పాటు కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులతో వరద పరిస్థితిపై సీఎం సమీక్ష**

**ఇంకా వరద ముప్పు పోలేదు. అప్రమత్తంగా ఉండాల్సిందే**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలి**

**పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నివేదిక ఇవ్వాలి సీఎం రేవంత్**

**ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి..**

**హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):**

భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాలన యంత్రాంగం తీరు అభినందనీయం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ..మిగతా 2లో

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదిక కావాలి...

**క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు కృషి**

**తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**క్రీడా పోటీలు, సబ్ కమిటీల ఏర్పాటుపై తీర్మానాలు...**

## బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై పోరాటం

**ఫాసిస్ట్ బాటలో బీజేపీ ప్రభుత్వం**
**ప్రభుత్వ రంగ సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం**
**కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అప్పల కుప్పగా చేశారు**
**ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, రైతాంగ సమస్యలపై పోరాటాలు**
**నియంతలా వ్యవహరిస్తున్న సజ్జనార్**
**సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని**



2

## సహాయక చర్యలు చేపట్టండి!

**ప్రజలకు వరద ఇబ్బందులు తొలగించాలి**

**పార్టీ శ్రేణులు సహాయక చర్యలు చేపట్టాలి**

**వరద ప్రభావిత ప్రాంత నేతలతో కేసీఆర్**



2

# స్థానిక ఎన్నికలపై డైలమా!

**వాయిదా వేద్దామా లేక బీసీలకు 42% కోటాపై జీవో ఇచ్చి ముందుకెళ్దామా అన్న దానిపై కాంగ్రెస్ మల్లగుల్లాలు**

**వాయిదా వేయాలనుకుంటే ఆర్డినెన్స్‌ను మళ్లీ పంపాలని సలహా ఇచ్చిన న్యాయ నిపుణులు**

**ఎన్నికల నిర్వహణకే రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు!**

**హైకోర్టు గడువు ముంచుకొస్తున్నా ఎటూ తేల్చుకోలేని పరిస్థితి**

**పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి వెళితే బూమరాంగ్ అవుతుందనే ఆందోళన**

**42% రిజర్వేషన్లతో జీవో ఇవ్వడమే ప్రత్యామ్నాయమనే ప్రతిపాదన తెరపైకి**

**న్యాయ నిపుణులు, ప్రభుత్వం, పార్టీ ఆలోచనలను క్రోడీకరించి నివేదిక ఇవ్వనున్న మంత్రుల బృందం**

**30న కేబినెట్ భేటీ తర్వాతే స్పష్టత**




3

## అప్రమత్తంగా ఉండాలి

**నష్టనివారణ చర్యలు సత్వరమే చేపట్టండి**

**24 గంటలు జలాశయాలలో నీటి మట్టాలను పర్యవేక్షించాలి**
**ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందించాలి**
**నీటిపారుదశాల అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్**



3

# ‘స్థానిక’ ఓటర్ల జాబితా సవరణను వాయిదా వేయాలి

**వర్షాలతో ప్రజలు జాబితాలో తమ వివరాలు సరిచూసుకోలేరు**

**నీళ్లలో మునిగిన చాలా పంచాయితీ కార్యాలయాలు**

**రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు బీఆర్ఎస్ విజ్ఞప్తి**




3

## రాంచందర్ రావుకు కేంద్ర మంత్రుల ఫోన్

**వరద ప్రభావిత జిల్లాల పరిస్థితిపై ఆరా**

**ఆదుకునేందుకు రెడీగా ఉంటామని భరోసా**

**రాష్ట్ర నేతలతో రాంచందర్ రావు టెలీ కాన్ఫరెన్స్**

**సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపు**

**హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రభావిత జిల్లాల పరిస్థితులపై కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా ఆరా తీశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు వారు ఫోన్ చేసి వరద పరిస్థితులను తెలుసుకుని భరోసా ఇచ్చారు. అవసరమైతే మరిన్ని సహాయక చర్యలకు వీలుగా అవసరమైన మేరకు సిబ్బందిని, సామగ్రిని ..మిగతా 2లో



## వరద బాధితులకు అండగా నిలిచిన కేంద్ర మంత్రి బండి

బండి సంజయ్ విజ్ఞప్తితో ఆర్మీ హెలికాప్టర్ల రాక

నర్మాలలో చిక్కుకున్న 5మంది ప్రాణ రక్షణ

ముంపు బాధితుల కోసం ఎన్డీఆర్ఎఫ్ అప్రమత్తం

నాగం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



**హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):**

నర్మాల గ్రామస్తుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించినందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ప్రజలు ఎంతగానో కొనియాడుతున్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నర్మాల గ్రామంలో చిక్కుకుపోయిన ఐదుగురు గ్రామస్తులను సురక్షితంగా కాపాడటంలో ఆయన చూపిన చొరవ అభినందనీయం. వరదల్లో ప్రజలు చిక్కుకున్నారని తెలిసిన వెంటనే బండి సంజయ్ కుమార్ యుద్ధ ప్రాతిపదికన ..మిగతా 2లో

# ఇంకా వరద ముప్పు పోలేదు. అప్రమత్తంగా ఉండాల్సిందే

మొదటిపేజీ తరువాయి

చరవాణి ద్వారా ఆదేశించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి భారీ వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన సహాయక చర్యలను వివరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరించిన ముఖ్యమంత్రివర్యులు స్వాగతం తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు. మెదక్ జిల్లాలో గురువారం సాయంత్రం ఒక గంట పాటు సాగినన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి పర్యటన సాయంత్రం ఐదు 5.20 నిమిషాలకు మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు.

అధికారులతో సమీక్షించిన అనంతరం ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి 6.20కు తిరుగు ప్రయాణమయ్యారు. భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం ఆస్తి నష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి లు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో



జరిగిన సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు.వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. చివరగా ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాటు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదిక కావాలి

- క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు కృషి
- తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
- క్రీడా పోటీలు, సబ్ కమిటీల ఏర్పాటుపై తీర్మానాలు...

హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):

ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్లు, ట్రైనర్లకు శిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళిక రూపకల్పన, అమలుకు సబ్ కమిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్లో గురువారం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతి ఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమ పిల్లలు ఐటీ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడా రంగం ప్రోత్సాహానికిగానూ గతంతో పోల్చితే 16 రెట్లు బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు.

హైదరాబాద్తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు కల్పించామని సీఎం తెలిపారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందించాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతి క్రీడకు పల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ధాని ఫౌండేషన్ వీతా ధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత (Physical literacy)పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు...బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు...హబ్ కో ఛైర్పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలో ప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హబ్ ఛైర్పర్సన్ డాక్టర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ ప్రపంచ ప్రముఖ కంపెనీల సీఈవోలు ఈ ప్రాంతం నుంచే ఉన్నందున వారి సేవలను క్రీడాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు.

విశ్వ సముద్ర ఫౌండేషన్ చింతా శశిధర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి అవసరమైన సామగ్రిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు...క్రీడా నిర్వాహకులు బియ్యాల పాపారావు మాట్లాడుతూ ఐఐటీ ప్రొఫెసర్లు మాదిరి స్పోర్ట్స్ యూనివర్సిటీలో కోచ్లు ఉండాలన్నారు. ఫుట్బాల్ టీమ్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భూటియా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్టేడియాలు, క్రీడా సామగ్రి అందుబాటులో ఉండే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. ఇంగ్లాండ్లో ప్రతి ఆటకు లీగ్స్ ఉంటాయని...అలాగే మన దగ్గర ప్రతి ఆటకు లీగ్స్ ఉండాలన్నారు. ప్రముఖ క్రీడాకారుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్న స్టేడియాలను మెరుగ్గా వినియోగించుకోవాలని, వాటి నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శాసనసభ నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశ పెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్లు లేరని, ఉన్న కోచ్లకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. రానున్న మూడేళ్లలో మనం సాధించాల్సిన లక్ష్యాలపై బోర్డు తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. సమావేశంలో క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోని బాల దేవి తదితరులు పాల్గొన్నారు.



## ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే.. ఒలింపిక్ గేమ్స్‌పై రివ్యూలా

- వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే రేవంత్ రివ్యూలతో కాలక్షేపం చేస్తున్నారన్న హరీశ్
- రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ఫైర్
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మెదక్‌లో ఇద్దరు చనిపోయారని ఆరోపణ

హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):

రాష్ట్రంలో వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా" సీఎం తీరు ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతుంటే, సీఎం మాత్రం మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ నిర్వహణపై సమీక్షలు చేయడం దారుణమని అన్నారు.

మెదక్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ బృందంతో కలిసి పర్యటించిన హరీశ్ రావు, రాజాపేట గ్రామంలో వరద నీటిలో కొట్టుకుపోయి మరణించిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇద్దరు అమాయకులు చనిపోయారని ఆరోపించారు. "రాజాపేటలో వరద ఉధృతికి ఇద్దరు వ్యక్తులు కరెంట్ స్తంభం ఎక్కి ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించారు. దాదాపు నాలుగు గంటల పాటు సహాయం కోసం ఎదురుచూశారు. ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ స్పందించలేదు. చివరకు ఆ స్తంభం కూడా కొట్టుకుపోవడంతో వారు ప్రాణాలు విడిచారు" అని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

అత్యవసరాలకు వాడాల్సిన హెలికాప్టర్‌ను పంపి ఉంటే వారి ప్రాణాలు దక్కేవని, కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆయన అన్నారు. ఒక మంత్రి హెలికాప్టర్లను అత్యవసరాలకు మాత్రమే వాడాలని చెబుతారని, కానీ అధికార పార్టీ నేతలు మాత్రం పెళ్లిళ్లకు, బీహార్ రాజకీయాలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కనీసం తాగడానికి నీరు లేక వర్షపు నీటినే తాగుతున్నారని, ధూప్ సింగ్ తాండా లాంటి అనేక గ్రామాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇవ్వాలని కోరారు.



## రాంచందర్ రావుకు కేంద్ర మంత్రుల ఫోన్

మొదటిపేజీ తరువాయి

కేంద్రం నుంచి వెంటనే పంపించేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసా కల్పించారు. కాగా అనంతరం రాంచందర్ రావు బీజేపీ బూత్ స్థాయి అధ్యక్షులు, ఆపై నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యల్లో పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. బూత్ ల వారీగా సహాయక చర్యలు చేపట్టి ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. వరద ప్రాంతాలకు సిబ్బంది చేరుకోలేని పరిస్థితుల్లో.. లోతట్టు ప్రాంత ప్రజలకు ఆహారం, తాగునీరు, రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రత్యేకంగా బీజేవైఎం కార్యకర్తలు, కార్పొరేటర్లు తక్షణమే సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు.



బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించడం, అవసరమైన సామగ్రి పంపిణీ చేయడం వంటి కార్యక్రమాల్లో నిబద్ధతతో ఉండాలని రాంచందర్ రావు గారు పిలుపునిచ్చారు. మరోవైపు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ వరద పరిస్థితులపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా..?

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టు సీఎం తీరు
- భారీ వర్షా లతో కామారెడ్డి పట్టణానికి పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు
- ప్రజలు కష్టాల్లో ఉంటే ఒలింపిక్స్, మూసీ సుందరీకరణపై సమావేశాలా అని ప్రశ్న
- మరో నాలుగు రోజులు వర్ష సూచన ఉన్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపణ

హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజలు భారీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ముఖ్యమంత్రి మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. రోమ్ నగరం అగ్నికి ఆహుతవుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించిన చందంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

భారీ వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణానికి రోడ్డు మార్గాలన్నీ మూసుకుపోయి, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇటువంటి కష్టాల్లో



ఉన్నప్పుడు ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి, ఇతర అంశాలపై దృష్టి పెట్టడం దారుణమని అన్నారు.

రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా, ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం లేదని కేటీఆర్ ఆరోపించారు. క్లిష్ట సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం విస్మరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ నిర్వహణ, మూసీ నది సుందరీకరణ వంటి అంశాలపై సమావేశాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై పోరాటం

- ఫాసిస్ట్ బాటలో బీజేపీ ప్రభుత్వం
- ప్రభుత్వ రంగ సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
- కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు
- ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, రైతాంగ సమస్యలపై పోరాటాలు
- నియంతలా వ్యవహరిస్తున్న సజ్జనార్
- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):

దేశంలో బీజేపీ ప్రభుత్వం ఫాసిస్ట్ బాటలో పయనిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. మగ్దూం భవన్ లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, బాధ్యత మరిచి నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పకుండా, మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై పోరాటాలు చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని మండిపడ్డారు. కాళేశ్వరాన్ని హైలెట్ చేస్తూ రాష్ట్రంలో ఇతర ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ఇతర ప్రాజెక్టులు విస్మరించి, కాళేశ్వరం ప్రధాన ఎజెండాగా వేల కోట్ల అప్పులు తెచ్చి మట్టిలో పోశారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, రైతాంగ సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. వేలాది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు.. అధికారులు వారి గుడిసెలను నిర్దాక్షిణ్యంగా తొలిగించి నిరాశ్రయులను చేయడం సరికాదన్నారు. పేదల ఇండ్లను కూల్చడంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఆర్టీసీని కాపాడుకోవడం కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం అవుతామన్నారు. సజ్జనార్ ముఖ్యమంత్రినా..?మంత్రినా..? ఎండీ నా..? ఆయన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. సజ్జనార్ ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ ఉండొచ్చు, అట్లాంటి భయానక వాతావరణం ఆర్టీసీ కార్మికులపై సృష్టించడం సరైంది కాదన్నారు. కార్మికులపై సజ్జనార్ పద్ధతి మార్చుకోక పోతే ప్రత్యేక ఉద్యమాలు రూపొందించాల్సి వస్తుందని సూచించారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ వారోత్సవాలు జరుపుతామన్నారు. డిసెంబర్ 26న కమ్యూనిస్ట్ పార్టీ వందేళ్ల సంబురాల సందర్భంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామన్నారు. తెలంగాణ సాయుధ పోరాట త్యాగాల్ని, ప్రభుత్వం గుర్తించాలని, సాయుధ వారోత్సవాలను జరిపేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. 30న సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీపీఎం పార్టీలు కలిసొచ్చిన చోట కలిసి పోటీ చేస్తామని, పొత్తు లేని చోట ఒంటరిగా బరిలో నిలుస్తామన్నారు.

## సహాయక చర్యలు చేపట్టండి!

- ప్రజలకు వరద ఇబ్బందులు తొలగించాలి
- పార్టీ శ్రేణులు సహాయక చర్యలు చేపట్టాలి
- వరద ప్రభావిత ప్రాంత నేతలతో కేసీఆర్

హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవస్త్యం కావడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు గురువారం అధినేత ఫోన్లు చేసి అప్రమత్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుండి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ వంతుగా పార్టీ శ్రేణులు సహాయక చర్యలు చేపట్టేలా చూడాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆదేశించారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమవంతుగా సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఎర్రవెల్లి నివాసంలో బుధవారం బీఆర్ఎస్ అధినేత



కేసీఆర్ శోభమ్మ దంపతులు గణపతి పూజ నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని విఘ్నాలను తొలగించి ప్రజలకు శుభాలను చేకూర్చే ఆదిదేవుడిగా విఘ్నేశ్వరుడు హిందూ మత సంప్రదాయంలో ప్రత్యేక పూజలు అందుకుంటారని తెలిపారు. దేశ ప్రజల సామాజిక జీవన విధానంలో గణనాథుని నవరాత్రి వేడుకలు.,పల్లె నుండి పట్టణం దాకా ప్రజల సాంస్కృతిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నదన్నారు. వినాయక చవితి పర్వదినం నుంచి ప్రారంభం అయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, ప్రజల్లో మతసామరస్యం, దైవభక్తి, సమష్టి తత్వం మరింతగా బలపడాలని కేసీఆర్ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం కలిసి వచ్చి, రైతన్నల కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లి విరిసేలా దీవించాలని గణనాథుని ప్రార్థించినట్లు కేసీఆర్ తెలిపారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి



రక్షణ శాఖ మంత్రితో మాట్లాడారు. ఆయన విజ్ఞప్తి మేరకు, రక్షణ శాఖ తక్షణమే స్పందించి నాలుగు ఆర్మీ హెలికాప్టర్లను పంపింది. ఈ హెలికాప్టర్లలో రెండు, నర్మాల గ్రామంలో చిక్కుకున్న ఐదుగురిని విజయవంతంగా కాపాడాయి. మిగిలిన రెండు హెలికాప్టర్లను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పంపి, అక్కడ ముంపు బాధితులకు సాయం అందించేందుకు సిద్ధంగా ఉంచారు.

ముంపునకు గురైన ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్‌డిఆర్ఎఫ్ (NDRF) సిబ్బందిని కూడా అప్రమత్తం చేశారు. అంతేకాకుండా, ఆయన నిరంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడుతూ పరిస్థితిని పర్యవేక్షించారు. వరదల్లో గల్లంతైన నాగం కుటుంబాన్ని ఆయన పరామర్శించి, వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వరద బాధితులను పరామర్శించి తిరిగి వస్తుండగా, నర్మాల గ్రామంలో మాజీ మంత్రి కేటీఆర్ బండి సంజయ్‌కు ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా కేటీఆర్ కేంద్ర మంత్రి వద్దకు వచ్చి అభివాదం చేశారు. ఈ సంఘటన ఇరువురు నాయకుల మధ్య ఉన్న రాజకీయాలకు అతీతమైన మర్యాదను తెలియజేస్తుంది.



# అప్రమత్తంగా ఉండాలి

- నష్టనివారణ చర్యలు సత్వరమే చేపట్టండి
- 24 గంటలు జలాశయాలలో నీటి మట్టాలను పర్యవేక్షించాలి
- ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందించాలి
- నీటిపారుదలశాల అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):**

నీటిపారుదల శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు గురువారం నీటిపారుదల శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నష్టనివారణ చర్యలు సత్వరమే చేపట్టాలని ఆదేశించారు. 24 గంటలు జలాశయాలలో నీటి మట్టాలను పర్యవేక్షించాలని, ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జలాశయలతో పాటు కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా ముందస్తుబందోబస్తు చేపట్టాలని ఆదేశించారు. జీవో 45ని అనుసరించి అత్యవసర నిధులతో నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, నీటిపారుదల శాఖాధికారులు రౌండ్ ది క్లాక్ క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందించాలని, ఇసుక బస్తాలు ఇతరత్రా అత్యవసర సామగ్రిని అందుబాటులో ఉంచాలన్నారు. జలాశయాలతో పాటు పంప్ హౌస్‌ల నిర్వహణలో ఇంజినీరింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నీటి నిలువలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వరదల నుండి కాపాడుకోవడంతో పాటు నీటివనరుల పరిరక్షణ ప్రభుత్వానికి ప్రాధాన్యతాంశంగా పరిగణించాలన్నారు. నీటిపారుదల శాఖాధికారులు ఆయా జిల్లాల కలెక్టర్లతో పాటు రెవెన్యూ, విద్యుత్ శాఖాధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. కృష్ణా, గోదావరి బేసిన్‌లలో నీటి నిల్వల పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పూర్తిస్థాయిలో నీటి మట్టాలు చేరే సమాచారాన్ని ఇంజినీరింగ్ అధికారులు గుర్తించాలన్నారు. ప్రధాన జలాశయాలలో పంపులు పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేస్తున్నాయో లేదో అన్న విషయాన్ని సమీక్షించుకుని అవసరమైతే అదనపు పంపింగ్‌తో నీటి మట్టాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్‌లో అవసరం ఉన్నంత మేరకు నీటిని నింపాలన్నారు. ఎడమ కాలువ నుండి విడుదల అవుతున్న నీరు వృథాగా సముద్రం పాలు కాకుండా చూడాలని చెప్పారు. గోదావరి బేసిన్‌లోని శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు, లోయర్ మానేరు ప్రాజెక్టుల పనితీరుపై సమీక్షించారు. అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్‌లలో పంపింగ్‌ను వేగవంతం చేసి పూర్తిస్థాయిలో నీటి మట్టాలు నిండేలా చూడాలన్నారు. అదే సమయంలో పంపింగ్ నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా చూసుకునేందుకు విద్యుత్ శాఖాధికారులను సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# చిన్న నిజాంపేట రహదారి రాకపోకలు నిలిపివేత

- ఖాజీపూర్ రహదారి రాకపోకలు నిలిపివేత.
- భారీ వర్షా లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతినిధి** అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కూడావెల్లి చిన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో చిన్న నిజాంపేట రహదారి రాకపోకలను అధికారులు కూడావెల్లి దేవస్థానం వద్ద తాత్కాలికంగా నిలిపివేశారు. వాగు పై ప్రవాహం పెరిగిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఎవరు రహదారిపై ప్రయాణించకుండా పోలీసులు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మహేష్, నరసింహులుతో గస్తీ ఏర్పాటు చేశారు. ఖాజీపూర్ చెరువుకు ప్రవాహం పెరగడంతో రోడ్డుపైకి పెద్ద ఎత్తున వరద రావడంతో అక్కడ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలను రాకపోకలపై నియంత్రణలో ఉంచుతున్నారు. ఎవరూ ఆ ప్రాంతంలో ప్రయాణించవద్దని హెచ్చరించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన అభినందించారు. నిన్న సాయంత్రం నుండి పొలం పనుల వద్దకు వెళ్లిన ముగ్గురు రైతులను కాపాడిన ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని, పోలీస్ శాఖ వారిని, రెవెన్యూ శాఖ వారికి, అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. వర్షాలు విపరీతంగా కురుస్తుండడం వలన రామాయంపేట రహదారి గండ్లు పడడం జరిగిందని అక్కడికి వెళ్లే ప్రయాణికులు ప్రయాణాలు మానుకోవాలని కూడావెల్లి పెద్దవాగు, చిన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాగే చెరువులు నిండుకుండ లాగా ఉన్నాయని అవసరమైతే తప్ప బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. పాల్గొన్నారు



# జై భవాని ఆధ్వర్యంలో ఘనంగా గణనాధునికి పూజలు

**పూజల్లో పాల్గొన్న భక్తులు**

**దుబ్బాక సిద్దిపేట్ పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతి-నిధి**

మొదటి ఆరాధ్య దైవమైన గణనాధునికి జై భవాని యూత్ ఆధ్వర్యంలో తొలి రోజు ఘనంగా పూజలు జరిగాయి. ప్రతి ఏటా సరస్వతి నగర్ 19వ వార్డులో కాలనీవాసులు వినాయకుడిని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. తొలిరోజులో భాగంగా గణనాధునికి మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అంతేకాకుండా కాలనీవాసులు కూడా చల్లగా ఉండి ఇంకా పైకి ఎదగాలని వారు గణనాధుని వేడుకున్నారు. పూజా కార్యక్రమంలో మహిళలు కిష్టమ్మగారి సుజాత, ధర్మకర్ చందన, మంతురి లావణ్య, జమాలపురి మీనా, బొండదేని రేఖా, పావని, ధర్మాకర్ ఉమ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలపై డైలమా!

- వాయిదా వేద్దామా లేక బీసీలకు 42% కోటాపై జీవో ఇచ్చి
- ముందుకెళ్దామా అన్న దానిపై కాంగ్రెస్ మల్లగుల్లాలు
- వాయిదా వేయాలనుకుంటే ఆర్డినెన్స్‌ను మళ్లీ పంపాలని సలహా ఇచ్చిన న్యాయ నిపుణులు
- ఎన్నికల నిర్వహణకే రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు!
- హైకోర్టు గడువు ముంచుకొస్తున్నా ఎటూ తేల్చుకోలేని పరిస్థితి
- పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి వెళితే బూమరాంగ్ అవుతుందనే ఆందోళన
- 42% రిజర్వేషన్లతో జీవో ఇవ్వడమే ప్రత్యామ్నాయమనే ప్రతిపాదన తెరపైకి
- న్యాయ నిపుణులు, ప్రభుత్వం, పార్టీ ఆలోచనలను క్రోడీకరించి నివేదిక ఇవ్వనున్న మంత్రుల బృందం
- 30న కేబినెట్ భేటీ తర్వాతే స్పష్టత

**హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికల విషయంలో డైలమా ఏర్పడింది. వాయిదా వేద్దామా? ప్రభుత్వ పరంగా బీసీలకు 42% కోటాపై జీవో ఇచ్చి ముందుకు వెళదామా అన్న దానిపై అధికార కాంగ్రెస్ పార్టీ మల్లగుల్లాలు పడుతోంది. ఈ అంశంపై జాతీయ స్థాయి న్యాయ నిపుణులతో పాటు పార్టీ హైకమాండ్‌తో కూడా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం చర్చలు జరిపినప్పటికీ ఇంకా స్పష్టత రాలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ నియమించిన మంత్రుల బృందం ఇచ్చే నివేదిక కీలకం కానుంది. మంత్రుల బృందం చేసే సిఫారసును ఈ నెల 30వ తేదీన జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మరోసారి కూలంకషంగా చర్చించిన తర్వాతే దీనిపై ఓ స్పష్టత వస్తుందని ప్రభుత్వ, కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఎటూతేల్చుకోలేక..!: పంచాయతీ ఎన్నికలను సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు అంశం ఎంతకీ తేలకపోవడం ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి సమస్యగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మెజారిటీ మంత్రులు ఎన్నికలకు వెళ్దాం అనే ఆలోచనలో ఉన్నారు. కానీ పార్టీలోని బీసీ నాయకత్వం రిజర్వేషన్ల కల్పనపై మాట నిలబెట్టుకుని ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని సూచిస్తోంది.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మొదటి నుంచి 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలనే ఆలోచనతో ఉన్నారు. ఈ తర్జన భర్జనల నేపథ్యంలోనే న్యాయనిపుణుల సలహాలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పీసీసీ నియమించిన ఐదుగురు మంత్రుల బృందం ఢిల్లీలో పర్యటించి న్యాయ నిపుణులతో పాటు పార్టీ హైకమాండ్‌తో కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించినట్టు తెలుస్తోంది.

**పార్టీ పరంగా ఇస్తే బూమరాంగ్ ఖాయం**

విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. కులగణన చేస్తామని, ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేసి, ఇప్పుడు పార్టీ పరంగా ఇస్తామని చెబితే బూమరాంగ్ కావడం ఖాయమని కాంగ్రెస్ హైకమాండ్ తేల్చిచెప్పింది. అవసరమైతే ఎన్నికల నిర్వహణకు కోర్టును మరింత సమయం కోరాలని సూచించినట్లు తెలుస్తోంది.

అదే సమయంలో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి పంపిన రెండు బిల్లులతో పాటు, 50% రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ తెచ్చిన ఆర్డినెన్స్‌పై కేంద్ర ప్రభుత్వం ఎటూ తేల్చకపోవడాన్ని తప్పుపడుతూ.. క్షేత్రస్థాయిలో బీజేపీని ఎండగట్టే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పినట్లు తెలిసింది.

సోమవారం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీలతో చర్చలు జరిపిన సీఎం, మంత్రుల బృందం.. మంగళవారం బిహార్‌లో ఓటర్ అధికార యాత్ర నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీతోనూ సమాలోచనలు జరిపినట్లు తెలిసింది.

**బీజేపీని ఎండగట్టాల్సిందే..**

'పార్టీ పరంగా సాధ్యం కాదు. ఒకవేళ ఇచ్చినా మళ్లీ గత అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితే రావొచ్చు. ఓడిపోయే సీట్లను బీసీలకు కేటాయించొచ్చు. ఇది బీసీలను మోసం చేయడమే..' అని కుండబద్దలు కొట్టినట్లు సమాచారం. 'బీసీలకు రిజర్వేషన్ల అమలు ఇప్పుడు ఒక్క తెలంగాణ అంశమే కాదు.. యావత్ దేశానిది. రిజర్వేషన్లు అమలు చేయకుండా ఒక ట్రెండు ధర్నాలు చేసి చేతులు ముడుచుకుంటే మొదటికే మోసం వస్తుంది.




కాబట్టి బీజేపీని మరింతగా ఎండగట్టాలి. బీసీ రిజర్వేషన్లపై కేంద్రం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలి..' అని హైకమాండ్ పెద్దలు గట్టిగా చెప్పినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లోనే ప్రభుత్వ పరంగా బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే అంశం తెరపైకి వచ్చింది. అయితే ఇది కోర్టులో నిలబడుతుందా లేదా? అనే సందేహం కూడా కాంగ్రెస్ నేతలను వెంటాడుతోంది.

**కోర్టును గడువు అడగండి..మళ్లీ ఆర్డినెన్స్ పంపండి**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో న్యాయ కోవిదుల అభిప్రాయాలను తీసుకుని నివేదిక సమర్పించేందుకు గాను టీపీసీసీ నియమించిన మంత్రుల బృందం ఆదివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డితో సమావేశమై ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలు, న్యాయపరంగా ఉన్న ఇబ్బందులపై చర్చించింది.

తాజాగా సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో సమావేశమైంది. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను కూడా వివరించింది. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లను అధికారికంగా అమలు చేయాలనే కోణంలోనే ముందుకు వెళ్లాలనుకుంటే ఎన్నికలను మూడు నెలల పాటు వాయిదా వేయాలని సూచించినట్టు తెలిసింది.

అదే విధంగా 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ తెచ్చిన ఆర్డినెన్స్ కాలపరిమితి 3 నెలలు ముగిసిన తర్వాత మళ్లీ ఆర్డినెన్స్ చేసి, మరోమారు ఆమోదం కోసం గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపాలని చెప్పినట్లు సమాచారం. ఈలోపు హైకోర్టులో ఉన్న కేసులో ఆరు వారాల గడువు కోరుతూ కౌంటర్ దాఖలు చేయాలని, తద్వారా సుప్రీంకోర్టులో ఉన్న కేసుకు బలం చేకూరుతుందని, రెండోసారి మంత్రివర్గం పంపిన ఆర్డినెన్స్‌ను రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారు ఆమోదించాల్సి ఉంటుందని ఆయన వివరించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

**అసెంబ్లీ సమావేశాల నిర్ణయంపై చర్చ**

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను ఈ నెల 30వ తేదీ నుంచి నిర్వహించాలన్న రాష్ట్రప్రభుత్వం నిర్ణయం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతోంది. అసెంబ్లీ నిర్వహణకు, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధం లేనప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండటం సాధ్యం కాదనే కోణంలోనే వీలున్నంత త్వరగా అసెంబ్లీ సమావేశాలను పూర్తి చేయాలన్న యోచనతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అంటున్నారు.

ఇదే నిజమైతే 30వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో విడుదల చేయాలని మంత్రివర్గం నిర్ణయిస్తుందని తెలుస్తోంది. ఒకవేళ ఎన్నికల వాయిదాకు కనుక మొగ్గు చూపితే హైకోర్టును గడువు అడిగే విధంగా కేబినెట్ నిర్ణయం ఉంటుందని సమాచారం ఏది ఏమైనా ఈ నెల 30వ తేదీన జరిగే రాష్ట్ర మంత్రివర్గ భేటీలో..అన్ని అంశాలను క్రోడీకరించి మంత్రుల బృందం ఇచ్చే సిఫారసుపై చర్చించిన అనంతరమే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయా? వాయిదా పడతాయా? అన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# భారీ వర్షా ల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**సర్కిల్ సీఐ శ్రీను, ఎస్ఐ నవీన్**

**చేర్యాల: ఆగస్టు 28 (సిద్ది పేట పవర్)** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సర్కిల్ సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ వి. నవీన్ ప్రజలకు సూచించారు. రెండు రోజుల నుంచి వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో మండలంలోని పలు గ్రామాల్లో వాగులు వంకలు పొంగుతున్నాయి. ఈ మేరకు బుధవారం తమ సిబ్బంది తో రంగంలోకి దిగిన సర్కిల్ సీఐ ఎల్ శ్రీను, ఎస్ఐ నవీన్ లు వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. పలుచోట్ల గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగడంతో, మోకాళ్ల లోతు వరద ఉండడంతో పలు గ్రామాల మధ్యన వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ.. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున



ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వారు సూచించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. అలాగే భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం

# వర్షా లకు కూలిన ఇల్లు

**ఆదుకోవాలని బాధితుని వినతి**

**చేర్యాల, ఆగస్టు 28 (సిద్ది పేట పవర్)** చేర్యాల మండలం గుర్జకుంట గ్రామంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన దర్శనం సురేందర్ ఇల్లు కూలిపోవడం జరిగింది..బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మా ఇల్లు కూలిపోవడం జరిగింది అని, అపుడు నేను, మా భార్య, మా పెద్ద కూతురు అదే ఇంట్లో నిద్రిస్తున్నాం అని తెలిపారు, ఇల్లు గోడ అవతలి వైపు పడ్డది అని ఇవతలి వైపు పడి ఉంటే మాకు ప్రాణనష్టం జరిగేది సురేందర్ ఆవేదన చెందారు..వచ్చిన ఇందిరమ్మ ఇల్లు వేరే దగ్గర నిర్మించుకున్నాను ఇపుడు మాకు ఉండటానికి ఇల్లు



లేదు అని దాతలు ఎవరైనా ఆదుకోవాలని సురేందర్ విజ్ఞప్తి చేశారు..

# దుబ్బాకలో వినాయక చవితి వేడుకలు ప్రారంభం కత్తి కార్తిక గౌడ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతినిధి**

దుబ్బాకలో వినాయక చవితి వేడుకలు కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ సెట్టింగులతో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల మొదటి రోజు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ తన కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆమె వినాయకుడిని ప్రార్థించారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'స్థానిక' ఓటర్ల జాబితా సవరణను వాయిదా వేయాలి

- వర్షా లతో ప్రజలు జాబితాలో తమ వివరాలు సరిచూసుకోలేరు
- నీళ్లలో మునిగిన చాలా పంచాయితీ కార్యాలయాలు
- రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు బీఆర్ఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్ ఆగస్టు 28 (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే వాయిదా వేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను భారత రాష్ట్ర సమితి కోరింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీలు ఎల్. రమణ, డాక్టర్ శ్రావణ్ దాసోజు గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఒక లేఖను అందజేశారు. కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఆసిఫాబాద్, నిర్మల్, భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయని లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వరదలతో లక్షలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయని, వేలాది పశువులు మృత్యువాత పడ్డాయని, రోడ్లు, నీటిపారుదల వ్యవస్థలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వివరించారు.

తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు తమ ప్రాణాలను, ఆస్తులను, పశువులను, పంటలను కాపాడుకునే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నారని, ఓటర్ జాబితాలో తమ వివరాలను తెలుసుకునే అవకాశం లేదన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ (No. 548/ TGSECPR/2025) ప్రకారం ఓటర్ల జాబితా సవరణకు ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 2 వరకు కేవలం ఐదు రోజుల గడువు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. రాబోయే 35 రోజులు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, ఈ ప్రక్రియలో ప్రజలు గానీ, అధికారులు గానీ ఈ ప్రక్రియలో పాల్గొనడం అసాధ్యమని తెలిపింది. చాలా పంచాయతీ కార్యాలయాలు నీట మునిగి ఉన్నాయని, జాబితాల పరిశీలన కష్టమని వివరించింది.

క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు స్థానిక సంస్థల ఓటర్ల జాబితా రూపకల్పన, ప్రచురణ ప్రక్రియను తక్షణమే వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్‌ను బీఆర్ఎస్ పార్టీ కోరింది. వరద పరిస్థితిని సమీక్షించిన అనంతరం, జిల్లా కలెక్టర్లతో సంప్రదించి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది. ఓటర్లు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారులు పూర్తి స్థాయిలో పాల్గొనేలా పారదర్శకమైన వాతావరణంలో ఈ ప్రక్రియను భవిష్యత్తులో చేపట్టాలని సూచించింది. ప్రస్తుత విపత్తు సమయంలో ప్రజలను మరింత ఇబ్బంది పెట్టకుండా ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియను వాయిదా వేసి, పరిస్థితులు చక్కబడ్డాక తిరిగి ప్రారంభించాలని బీఆర్ఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు.

**ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలి**

స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులతో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుందన్నారు. ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, ఎల్. రమణతో పాటు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంచార్జ్, జనరల్ సెక్రటరీ భరత్ కుమార్ లతో కేటీఆర్ ఓ కమిటీ ఏర్పాటుచేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా ముసాయిదాలో ఏమన్న అవకతవకలు, అక్రమాలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండలస్థాయిలో ఎన్నికల సంఘం అధికారులతో రాజకీయ పార్టీల సమావేశాలు జరుగుతాయని జిల్లా స్థాయి నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు లేదా పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. అధికారుల నుంచి ముసాయిదా ఓటర్ల జాబితాను వెంటనే సేకరించి, దాన్ని గ్రామ శాఖ నాయకులకు పంపాలని సూచించారు. ఓట్లు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓట్లు గల్లంతైనట్లు తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికంగా అభ్యంతరాలను నమోదు చేయించాలని ఆదేశించారు.




## విద్యుత్ పోరాట అమరవీరులకు జోహార్లు.

**బషీర్బాగ్ విద్యుత్ పోరాట దేశానికే ఆదర్శం.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతినిధి**

సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలకేంద్రంలో దుబ్బాక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళుకర్పించారుఅనంతరం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ప్రజలకు, వ్యవసాయంలాంటి కీలక రంగాలకు,సేవా రంగాలకు,ప్రైవేటు పరిశ్రమలకు కూడా సరఫరా చేస్తున్న సమయంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలలో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి విద్యుత్ ఛార్జీల పెంపు 2000 సంవత్సరంలో జరిగిందనీ వీటికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొమ్మిది వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం ప్రారంభమైందనీ దీనికి వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని మరో జలియన్వాలాబాగ్ చేయాలని అప్పటి ప్రభుత్వం బషీర్ బాగ్ వద్ద ప్రదర్శనను అడ్డుకుని బుల్లెట్ల వర్షం కురిపించి పదుల సంఖ్యలో కాల్పులు జరపడంతో వందల సంఖ్యలో తీవ్రంగా గాయాల పాలయ్యారనీ,రామకృష్ణ, విష్ణువర్ధన్,బాలస్వామి అమరులయ్యారనీ ఆవేదన వ్యక్తం చేశారు.వారి ప్రాణ త్యాగం విద్యుత్తు ప్రైవేటీకరణ ఆగిపోయి నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందుతున్న దంటే అది ఆ ఉద్యమ ఫలీతమే అన్నారు. విద్యుత్ కీలకమైన రంగాన్ని ఆదానీ,అంబానీలకు అప్పగించడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం . విద్యుత్ సవరణ చట్టం ముందుకు తెచ్చిందని విమర్శించారు. ఆనాటి విద్యుత్తు ఉద్యమం దేశానికే ఆదర్శంగా నిలిచిందనీ,కానీ నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం విద్యుత్తును కేంద్ర జాబితాలోకి తీసుకుంటూ చట్టాలు చేస్తుందని మండిపడ్డారు.వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి, మోటర్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలపై వత్తిడి చేయడం దుర్మార్గం అన్నారు.విద్యుత్ రంగాన్ని సంపూర్ణంగా ప్రైవేటీకరించడానికి 2020 విద్యుత్ సవరణ చట్టం ప్రకారం విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు అన్నీ ప్రైవేటువారికి కారుచౌకగా అప్పగించడానికి, ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారులైన రిలయన్స్ అదానీ వంటి కంపెనీలకు లాభాలు వచ్చేవిధంగా విద్యుత్ ఛార్జీలను నిర్ణయించేలా విధానం రూపొందించిందనీ విమర్శించారు.అత్యంత కీలకమైన విద్యుత్ రంగం దేశమంతటా ప్రైవేటు వ్యక్తుల స్వంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తే అంధకారంగా మారిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.దేశ ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు.వారికి మతం, కులం, భాష, ప్రాంతం భావోద్వేగాలు ఎక్కించి వారిని మత్తులో ఉంచి విద్యుత్ సంస్కరణలు అమలు చేయించుకునే కుట్రలు బీజేపీ చేస్తుందని విమర్శించారు. ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయడం వలన ఆస్తులు కాపాడబడ్డాయనీ,ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగామనీ,అందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తిరిగి ఉద్యమాలు చేయాల్సిన అవసరం నేడు ఉన్నదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి పి ఎం దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్. నాయకులు బత్తుల రాజు, మల్లేశం, మల్లికార్జున్,నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





## ఉదృతంగా ప్రవహిస్తున్న కోమటి చెరువు పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు .

**- లోతట్టు ప్రాంతాలు అప్రమత్తం గా ఉండాలని, అ ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికపుడు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు .**







## మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**వివేక్ ఎస్సై రాజగోపాలపేట**

**నంగునూరు, ఆగస్టు 28 ( సిద్దిపేట పవర్ )** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కలుషితం కాకుండా రక్షించాలని రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ అన్నారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో నల్ల పోచమ్మ రోడ్డులోని దేవి నవరాత్రోత్సవ మండపం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి 22వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాదుల రాజు ఆధ్వర్యంలో గ్రామస్థులకు మట్టి గణపతులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడే లక్ష్యంతో మట్టి గణపతులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల రమేశ్ గౌడ్, చౌడుచర్ల జైపాల్ రెడ్డి, కోల మహేందర్ గౌడ్, ,కోల శ్రీధర్ గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోల సతీశ్ గౌడ్, ఎల్లాగౌడ్, వినోద్, వెంకటరెడ్డి, సాదుల పవన్ కుమార్, అరుణ్ , హరీశ్, కృష్ణ, నితీశ్, అభిలాష్, మనోజ్ కుమార్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## వరద ముంపు ప్రాంతాలను పర్యవేక్షించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతినిధి చేగుంటం మండలం :** చేగుంట బోనాల కొండాపూర్, పులిమామిడి, SC వాడా, కన్యారం తాండ ప్రాంతలలో పర్యటించి వరద బాధితులతో మాట్లాడారు. గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.. వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని అన్నారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో



ఉందన్నారు. జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనాలు రూపొందిస్తున్నారన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగా ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 28 ( సిద్దిపేట పవర్):** తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గాంధీ యూనిట్ సర్వ సభ్య సమావేశం గాంధీ ఫోరెన్సిక్ లెక్చర్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ నరహరి, డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో గాంధీ ఆసుపత్రి లో వైద్యులు పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. నరహరి అధ్యక్షుడు , డాక్టర్ డా. లాలు ప్రసాద్ రాథోడ్ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఎం.కె. రౌఫ్ ట్రెజరర్ లు మాట్లాడుతూ.. డాక్టర్స్ కు సంబంధించిన ముఖ్యంగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. గాంధీ ఆస్పత్రి లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు.TVVPలో ప్రధాన సమస్యలైన డైరెక్టర్ ఆఫ్ సెకండ్ హెల్త్ సర్వీసెస్ గా మార్చడం, TVVPను గ్రాంట్ ఇన్ ఎయిడ్ నుండి డైరెక్టరేట్గా (DSH) మార్చే ఫైల్, అలాగే ఆసుపత్రుల పునర్వ్యవస్థీకరణ ఫైల్ రెండూ ఎటువంటి ఆర్థిక భారమూ లేకపోయినా ఏడాది రోజులుగా పెండింగ్లోనే ఉన్నాయని అన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) నియామకాలు కొరకు నోటిఫికేషన్ విడుదల చేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. DYCS, CSS ప్రమోషన్ల కొరకు ఆప్షన్స్ అడగడం శుభపరిణామమని తెలిపారు. అలాగే ఇతర సమస్యలు కూడా ప్రభుత్వం పరిష్కరించాల్సింది అన్నారు. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుండి Programme Officers (DCHS) ప్రమోషన్లు జరగలేదని అన్నారు. Directorate of Health (DH)లో సమస్యలైన G.O. 142 సవరణ ఇప్పటికీ పెండింగ్లో ఉందని తెలిపారు. DH డెంటల్ వైద్యులకు పదోన్నతి మార్గం లేకుండా పదవీవిరమణ జరుగుతోందని ఇది తక్షణమే పరిష్కరించాలని కోరారు. బోధనేతర వైద్యులకు కనీసం Career Advancement Scheme (CAS) రూపంలో టైమ్ బౌండ్ ప్రమోషన్లు ఇవ్వాలని, వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య శాఖ తనే ఆధారంగా ఉన్న వైద్యులకు టైం బౌండ్ ప్రమోషన్స్ ద్వారా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. గాంధీ ఆసుపత్రి అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ భూపేందర్ సింగ్ రాథోడ్, డాక్టర్ అబ్బయ్య లు మాట్లాడుతూ.. గాంధీ లో వైద్యుల సేవలు గుర్తించాలని కోరారు. రాష్ట్రంలో అతి పెద్ద ఆసుపత్రి గా చరిత్ర ఉన్న గాంధీ ఆసుపత్రి పేదలకు వైద్యం అందించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ మురళి, డాక్టర్ రవి, డాక్టర్ కృపాల్ సింగ్, డాక్టర్ కళ్యాణ్, సీనియర్ వైద్యులు సుబోధ్ , డాక్టర్ నాగార్జున, ఉస్మానియా యూనిట్ అధ్యక్షులు డాక్టర్ వినోద్, గాంధీ కార్యవర్గ బృందం డాక్టర్ రాజేష్, డాక్టర్ అనిల్, డాక్టర్ రమేశ్, డాక్టర్ వెంకట మణి , డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రవితేజ, డాక్టర్ దీనదయాళ్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ వినోద్, సూపరింటెండెంట్ డాక్టర్ రాజ కుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర, ఆర్ యం ఓ డాక్టర్ శేషాద్రి, సుధార్ సింగ్, డాక్టర్ రజని, మీనాక్షి, నజీం, బ్రహ్మేశ్వర్, యోగేందర్ , రాజు తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షా ల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాగు వెంట ఉన్న రహదారులు మూసివేత**

**నంగునూరు, ఆగస్టు 28 ( సిద్దిపేట పవర్ )** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగి పొర్లుతున్న మోయ తుమ్మెద వాగును నంగునూరు తహసీల్దార్ జి.సరిత గురువారం సందర్శించారు. మండల పరిధిలోని ఖాతా, ఘనపూర్ గ్రామాలకు వెళ్లే వంతెనల పైనుండి నీటి ప్రవాహం ఉండడంతో ప్రయాణికులకు రాకపోకలు నిలిపివేసినట్లు తెలిపారు. వంతెన వద్ద రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు నిలిపి నంగునూరు ఘనపురం, ఖాత(జాలపల్లి) నంగునూరు రహదారుల గుండా వెళ్ళకుండా రాకపోకలు నిలిపివేశారు. అక్కెనపల్లి బస్వాపూర్ వద్ద వంతెనపై నుండి వాగు ప్రవహిస్తోందని చెప్పారు. వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని ప్రయాణికులు ఎవరూ అటువైపు వెళ్లవద్దని సూచించారు. సెల్ఫీల కోసం,



చేపల వేటకు వెళ్లి ప్రమాదం తెచ్చుకోవద్దని తహశీల్దార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరిగినా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 08457230000 లేదా మండల తహసీల్దార్ 8978180312కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ లింగం పాల్గొన్నారు.

## యూరియా కై రైతుల పాట్లు దయనీయం...

**చిన్న మార్పులతో పెద్ద పరిష్కారం.. ప్రభుత్వానికి పలు సూచనలతో స్కై లేఖ**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 28 ( సిద్దిపేట పవర్):** రాష్ట్రంలో యూరియా కోసం రైతులు పడే పాట్లు, అగచాట్లు దయనీయంగా ఉన్నాయి. మధ్యరాత్రి నుంచే వరుసలు, వరుసలుగా నిలబడటం, చెప్పులను క్యూ లైన్ లో ఉంచడం రైతుల కష్టాలకు నిదర్శనంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులను ఆదుకోవడంలో ముందు ఉండాలి, రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల సమయాన్వయం చేసుకుంటే యూరియా సమస్యను చాల సులువుగా పరిష్కరించవచ్చని సికింద్రాబాద్ కు చెందిన స్కై ఫౌండేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ డాక్టర్ వై.సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ట్విట్టర్, ఈమెయిల్ ద్వారా లేఖ పంపారు. అలాగే రాష్ట్ర మంత్రులు పొంగులేటిశ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్రావులకు లేఖలు పంపించారు. యూరియా సమస్యను తీర్చడానికి చేసిన సూచనలు ఆయన మాటల్లోనే.... ప్రభుత్వం రైతు భరోసా సహాయం కింద డబ్బులు రైతుల అకౌంట్లో ఎలా జమ చేస్తున్నారో, అదే విధంగా కొంత సాంకేతిక పరిజ్ఞానంతో ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఒక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలి. ఆ హెల్ప్ లైన్ నెంబర్ రైతుకు చేరేలా చర్యలు చేపట్టి, రైతు భరోసా అందుకుంటున్న ఆ రైతు సెల్ ఫోన్ నుంచి తనకు ఎంత యూరియా అవసరమో అంత యూరియాకు హెల్ప్ లైన్ కి సందేశం పంపేలా ఉండాలి. యూరియా కోసం రైతు వెతకడం కాకుండా, రైతు ఇంటివద్దకే ప్రభుత్వం యూరియా అందించేలా చర్యలు తీసుకుంటే అన్నం పెట్టె అన్నదాతకు మరింత తోడ్పాటు అందించినట్టు అవుతుంది, ఎప్పటికప్పుడు యూరియా కోసం మెసేజ్ వచ్చిన రోజే, అతనికి ప్రభుత్వం తరపున




ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నుంచి రైతుకు ఎప్పుడు యూరియా అందిస్తుందో సందేశం పంపించగలితే, రైతు భరోసాతో తన పొలం పనులు చేసుకుంటాడు. మరో పరిష్కారం ఎవ్వరి గ్రామంలో ఆ గ్రామ రైతులు, ఆ గ్రామ అధికారికి ఎంత యూరియా అవసరమో తెలియజేస్తే, ఆ గ్రామ అధికారి నేరుగా ప్రభుత్వానికి నివేదిక పంపించి, యూరియా ఎప్పుడు వస్తుంది అనే సమాచారాన్ని తెలుసుకొని ఇటు రైతులకు వచ్చిన సమాచాన్ని చేరవేస్తూ, యూరియా వచ్చిన వెంటనే రైతులకు అందించే అవకాశం ఉంటుంది. రైతుల సాధకబాదకల కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి కలెక్టర్ స్థాయి అధికారిని పూర్తిగా నియమించి అధికారాలను అందిస్తే రైతులకు మరో చేయూతను అందించినట్టు అవుతుంది. యూరియా విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టిస్తే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ట్విట్టర్ ద్వారా, మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించడం జరిగింది. ప్రభుత్వం పరిశీలన చేసి తగుచర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**నంగునూరు, ఆగస్టు 28 ( సిద్దిపేట పవర్ )** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతం చేయాలని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. నంగునూరులో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఖానాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట రాంరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరకాల తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు గంధం పరమేశ్వర్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పప్పు సురేందర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, రజనీకర్, సతీశ్ ,రాంరెడ్డి, కిషన్, యాదయ్య, భాస్కర్, పరమేశ్వర్, కృష్ణ ప్రసాద్, అజయ్, అంబదాసు, రామ్ ప్రసాద్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు



## యూరియా సమస్య తీర్చండి..

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతినిధి** ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు యూరియా కొరత మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు... దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ లో యూరియా కోసం రైతులు బారు తీరడంతో ఆయన అక్కడికి వెళ్లి వారితో మాట్లాడారు వర్షంలో కూడా రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారంటే ఎంత సమస్య ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి



రైతులకు అవసరమైన మేర యూరియాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు..

# జలదిగ్బంధంలో సిద్దిపేట



## సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎన్నడూ పడలేదు : హరీశ్ రావు

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:** ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సిద్దిపేటలో 10 సెంటీమీటర్ల వర్షం పడిందన్నారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని.. గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదన్నారు. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయ మయ్యాయని..సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని స్పష్టం చేశారు.నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగువైపు మళ్లించాం.భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా ముందస్తు చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు కోరారు.

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.!!**

నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయి. నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్న తర్వాత వరదలు వస్తే బాధపడితే ఎలా..? అన్నారు. లోతట్టు ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మించుకునే విషయంలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు ఆందోళన చెందొద్దని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని నిర్దేశించినట్టు హరీశ్ రావు చెప్పారు.



















# సిద్దిపేటలో నీట మునిగిన కాలనీలను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమీషనర్.

**సిద్దిపేట పవర్**

సిద్దిపేటలో బుధవారం రాత్రి కుండపోతగా కురిసిన వర్షానికి జిల్లా కేంద్రంలో నీట మునిగిన పలు కాలనీలను గురువారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్త బస్టాండ్ నుండి మోడ్రన్ బస్టాండ్ మధ్యలో రోడ్ వెంబడి బ్రిడ్జి పైన నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి నీటి ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపివేయాలని పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. శ్రీనగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని ఒక ప్రవేట్ అపార్ట్మెంట్ పైన నుంచి వీక్షించి నీటమునిగినన కాలని వాసులను సురక్షిత ప్రాంతాలను తరలించడం కోసం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను రప్పించి పునరావాస కేంద్రాల లోకి మళ్లించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కోమటిచెరువు మత్తడి నుండి నీరు ఉదృతంగా వెళ్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఎన్సాన్పల్లి నుండి కోమటి చెరువు నీరు వచ్చే బ్రిడ్జి గుండా కాలువనిండ నీరు ఉదృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే శ్రీచైతన్య స్కూల్ ముందు భాగంలో ఉన్న కల్వర్టు గుండా నీరు ఉదృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ డ్యామేజ్ అయిన ప్రాంతంలో కోతకు గురికాకుండా ఇసుక బస్తాలు వెయ్యాలని అధికారులకు ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని,లోహిత్ సాయి ఆసుపత్రి పైనుండి నర్సాపూర్ చెరువు నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తూ కింద ఉన్న నర్సాపూర్ చెరువు మత్తడి ప్రాంతాన్ని పరిశీలించి నీరు వేగంగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వీరు వెంట ఏసిపి రవీందర్, తహసీల్దార్ కిరణ్, పోలీస్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.













# వరద బాధితులకు అండగా.. పూజల హరికృష్ణ

- **అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది..**
- **ప్రజలు అవసరం ఉంటేనే బయటికి రండి.**

**సిద్దిపేట పవర్:** పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ. ప్రజలు ఎవరు అదైతే పదవద్దని వరద వల్ల ముంపు గురైన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు మత్తడి దూకడంతో దాని కాలువ పొంగిపొరడంతో ముంపుకు గురైన శ్రీనగర్ కాలనీలోని పలు గల్లీలను ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు మొత్తలు దుంపుతున్నాయని, పలు చోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, పట్టణంలోని కోమటి చెరువు మత్తడి దూకడం వల్ల ఎక్కువ మొత్తంలో వరద నీరు కాలనీలో చేరిందని అన్నారు. ముంపు కు గురి అయిన వారు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రభుత్వ అధికారులు వారికి అండగా నిలుస్తారన్నారు. ప్రజలు అవసరం ఉంటేనే బయటికి రావాలని సూచించారు.

# సింగాటం గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** భారీ వర్షాల కారణంగా గజ్వెల్ మండలం సింగాటం గ్రామపంచాయతీ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద వాన నీరు చేరి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో నివసిస్తున్న ప్రజలు సింగారం గ్రామానికి మధ్య రాకపోకలు స్తంభించడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ నీరు చేరడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 78 మంది ప్రజలను సింగాటంలో గల ప్రాథమిక పాఠశాలకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు పరిపాలన అధికారి గరిమా అగర్వాల్ స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుండి తరలించిన ప్రజలను కలిసి వారికి ప్రభుత్వం తరపున తీసుకోబోయే చర్యల పట్ల ఆశ్వాసన కల్పించారు. వారికి అక్కడ ఆహారము బస చేయుటకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని స్థానిక తహసీల్దార్ ని ఆదేశించడం జరిగింది. నీటి ఉధృతి తగ్గేంత వరకు ప్రజలను ప్రాథమిక పాఠశాలలోనే ఉండాలని సూచించడం జరిగింది. అలాగే పాఠశాల ఆవరణలో పారిశుధ్యం



చూసుకోవాల్సిందిగా స్థానిక ఎంపీడీవో ఎంపీవో లను ఆదేశించినారు. తదుపరి అహ్మదీపూర్ చెరువును పరిశీలించడం జరిగింది. అలాగే షేర్ పల్లి గ్రామం వద్ద ప్యాకేజ్ 13 కాలువకు పడిన బుంగను పరిశీలించడం జరిగింది. కాల్వ బుంగను పూడ్చడానికి కావలసిన చర్యలను తీసుకోవాల్సిందిగా ఏఈ ఇరిగేషన్ ని ఆదేశించారు.వారి వెంట స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రకళ తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ఎంపీడీవో ఆర్. ప్రవీణ్ ఎంపీ ఓ దయాకర్ పంచాయతీ కార్యదర్శి నరేష్ చారి తదితరులు ఉన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ అన్నపూర్ణ**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవాకాశాలున్నాయని, గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో సరైన వైద్యం చేయడానికి పూర్తీ స్థాయిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలు సకాలంలో ఉపయోగించుకొని ఆరోగ్యమైన జీవితం కొనసాగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ సూచించారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఏర్పటు చేసినా మీడియా సమావేశంలో సూపరింటెండెంట్ అన్నపూర్ణ మాట్లాడుతూ సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కువ రోజులు జ్వరంతో భాదపడితే వెంటనే జిల్లా ఆసుపత్రిలో వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దని ఆయా వ్యాధులకు జిల్లా ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. విషజ్వరాలతో అడ్మిట్ అయిన రోగులు డ్యూటీ డాక్టర్ ల పట్ల గాని, ఏవైనా ఇతరత్రా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని, ప్రతివ్యక్తి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్ర పరుచుకునే బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఏం ఓ డాక్టర్ రాము,ప్రణతి, జయశ్రీ తదితరులు ఉన్నారు.



# గాంధీ టీఎన్జీవో వినాయకుడి సన్నిధిలో పూజలు

**సికింద్రాబాద్, ఆగస్ట్ 28 ( సిద్ధిపేట పవర్)** :సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి టీఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణ లోని సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాజకుమారి, ఆర్ఎంవో డా.సుధార్ సింగ్, ఏవో పద్మిని, టీఎన్జీవో ప్రెసిడెంట్ ప్రభాకర్, మెడికల్ ఫోరం ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, ట్రెజరర్ శ్రవన్ కుమార్ లు పూజల్లో పాల్గొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆసుపత్రి ఆవరణలో ప్రతి ఏటా గణేషుడి నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవో నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గాంధీ ఆఫీస్ మేనేజర్ వెంకటరమణ, శివరామిరెడ్డి, టీఎన్జీవో ప్రతినిధులు సరళ,జనార్ధన్, సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షా కాలం లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలి

- గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి
- స్థానిక ఎస్సై జే. కృష్ణారెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జె.కృష్ణారెడ్డి గురువారం తిమ్మాపూర్ గ్రామంలో పర్యటించి, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తూలతో మాట్లాడుతూ వర్షాల కారణంగా ఏర్పడే సమస్యలు, వ్యాధుల వ్యాప్తి, అలాగే వినాయక మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. అదేవిధంగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలు, కాల్వలు శుభ్రం చేయించుకోవాలని, తాగునీటిని మరిగించి వాడుకోవాలని, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. వర్షాల కారణంగా పాత ఇళ్లలో నివసించే కుటుంబాలు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని, గోడలు లేదా పైకప్పులు బలహీనంగా ఉంటే ముందుగానే మరమ్మతులు చేయించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేయబోయే వినాయక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లకు తగిన రక్షణ కల్పించాలని, మండపాల చుట్టు పక్కల శుభ్రత పాటించాలని ఆయన స్పష్టం చేశారు.గ్రామ ప్రజలు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమిష్టిగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించుకోవాలని పంచాయతీ సిబ్బందితో కలిసి చురుకుగాఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ స్తంభం ఎక్కి

**విద్యుత్ సరఫరా పునర్దించిన సిబ్బంది**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతినిధి** తోగుట.. మండల పరిధిలోని వెంకట్రావుపేట కు విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో నిండుకుండలా నిండిన వనం చెరువులోకి ఈదుకుంటూ వెళ్లి మరమ్మతులు చేశారు ఈ సంఘటన గురువారం జరిగింది వివరాలు ఈ విధంగా మండల పరిధిలోని వెంకట్రవుపేట వనం చెరువు నిండికుండలా నిండింది చెరువు మధ్యలోని ఓ స్తంభంపై ఇన్సులేటర్ ఫెయిల్ అయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది, ఆ స్తంభం వనంచెరువు మధ్యలో ఉంది గత మూడు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు నిండుకుండల నిండింది ఎలాగైనా విద్యుత్ సరఫరా అందించాలన్న లైన్మెన్ మల్లేశం, సిబ్బందితో ఈదుకుంటూ వెళ్లి ఇన్సులేటర్ సరిచేసి విద్యుత్ సరఫరా చేశారు, ఈదుకుంటూ వెళ్లి మరమ్మతులు చేసిన విద్యుత్ అధికారులకు సిబ్బందికి ప్రజలు అభినందించారు...



# రాష్ట్రంలో భారీ వర్షాలు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది

- రాష్ట్రంలో భారీ వర్షా లు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది
- భారీ వర్షా ల వలన వరి పత్తి మొక్కజొన్న పంట నష్టం వేల ఎకరాల్లో ఉన్న ప్రభుత్వనికి పట్టడం లేదు
- వర్షా ల కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 25,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- గజ్వేల్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** : గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బి అర్ ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం లో భారీ వర్షాలు పడుతున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది భారీ వర్షాలకు రైతులకు నష్టం జరుగుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వర్షాల కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.భారీ వర్షాలు కురిసి చెరువులు , కుంటలు మత్తడి దుంకి, చెరువులకు గండ్లు పడుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు.వర్షాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూనందున బి అర్ ఎస్ పార్టీ రంగం లో దిగడం జరుగుతుంది. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వ సమర్థ విధానాల వలన రైతులకు సకాలంలో అందకపోవడం వలన , యూరియా వేయకపోవడం వలన,భారీ వర్షాల వలన చెరువులకు గండ్లు పడటం వలన వరి పంటలు మరియు పత్తి , మొక్కజొన్న పంట నష్టం వేల ఎకరాలలో జరిగింది. వెంటనే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 25వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు యూరియా దొరకగా ఇప్పటికీ కూడా వర్షంలో సైతం రైతులు యూరియా కోసం భార్యా పిల్లలతో లైన్ లో నిలబడిన తడిసి ముద్దయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి ఇప్పటివరకు రైతులకు ఇవ్వకుండా రైతుల జీవితాలతో చెలగాట మాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. రైతులకు యూరియా అందించే విషయంలో అధిక వర్షాలు పడే విషయంలో ముఖ్యమంత్రి మంత్రుల కు సయోధ్య లేకుండా ఎవరికి నచ్చిన స్టేట్మెంట్లు వారు ఇవ్వడం వలన ప్రజలు అయోమయానికి గురై దిక్కు స్థితిలో ప్రజలు ఉన్నారు అన్నారు. ప్రజల కనీస అవసరాలు ప్రజల ఇబ్బందులను గ్రహించలేని పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు రాష్ట్ర టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వరద బాధితులకు వరదలలో చిక్కుకున్న వారిని, వరదల వలన కాలనీలలో చిక్కుకున్న వారిని పంటలు నష్టపోయిన వారిని సహాయ సహకారాలు అందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రైతుల పక్షన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ యన్ సీ రాజమౌళి పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, బి ఆర్ సీనియర్ నాయకులు ఖాజా విరాసత్ అలీ రాష్ట్ర యూత్ వింగ్ నాయకుడు జుబేర్ భాష, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, పంగ మల్లేశం, వర్గల్ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, కొండపాక మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, జిల్లా యువజన అధ్యక్షుడు దేవ గనిక నాగరాజు, కౌన్సిలర్లు మరికంటి కనకయ్య బొగ్గుల చందు, మామిడి శ్రీధర్, సీనియర్ నాయకులు నర్సింగరావు అహ్మద్ తదితరులు ఉన్నారు.

# వర్షా ల పట్ల అప్రమత్తంగా ఉందాం..!

**చేర్యాల, ఆగస్టు 28 (సిద్ధిపేట పవర్)**



మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందర అప్రమత్తంగా ఉండాలని మండల బి.ఆర్.ఎస్ నాయకులు శనిగరం లక్ష్మణ్ సూచించారు. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుంది అని ఈ నేపథ్యంలో అవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో పౌరులు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని లక్ష్మణ్ తెలిపారు.. మరీ ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతున్నాను. ముఖ్యంగా చేర్యాల ప్రాంత ప్రజలు వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపం లోకి వెళ్లకుండా జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా గణేష్ మండపాల దగ్గర జాగ్రత్త గా ఉండాలి. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశాం. కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు చాలా ముఖ్యం. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమై పనిచేస్తుంది. జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్, హైడ్రా బృందాలు సహాయక చర్యలను చేపడుతున్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని లక్ష్మణ్ తెలిపారు

# జలమయమైన ప్రాంతాలను పర్యటించిన బిజెపి నాయకులు

**సిద్ధిపేట పవర్;**

సిద్ధిపేట: సిద్ధిపేట పట్టణంలో బుధవారం రాత్రి కుట్టిన భారీ వర్షానికి పట్టణంలో చాలా కాలనీలు జలమయమయ్యాయి. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీలలో ఇల్లు లు పూర్తిగా నీటిలో మునిగి పోయాయి.బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం, కెమ్మసరం సంతోష్ కొంగర పవన్ లు పలు కాలనీలు పర్యటించి జలదిగ్బంధంలో ఇరుక్కుపోయిన ప్రజలకు సహాయక చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యం వలనే సిద్ధిపేటలో ఇలాంటి పరిస్థితి నెలకొన్నదని వారు విమర్శించారు. ఇకనైనా అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాల



ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, భారీ వర్షంతో పట్టణంలోని కొన్ని ఇండ్లు కూలిపోయాయని, వారికి తాత్కాలిక వసతి కల్పించి, ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.

# భారీ వర్షా ల కారణంగా రాకపోకల్లో మార్పులు

**నంగునూరు, ఆగస్టు 28 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలంలోభారీవర్షాలుకురుస్తున్న సందర్భంగా సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, రాజగోపాల పేట ఎస్ఐ వివేక్, గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఖాతా వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున దానిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నంగునూరు మండల ప్రజలకు వాహనదారులకు పలు సూచనలు చేశారు ఖాతా నుండి చేర్యాల గ్రామానికి వెళ్లే వాహనదారులు, ఘనపూర్ నుండి నంగునూరు వెళ్లే వాహనదారులు అక్కెనపల్లి నుండి బస్వాపూర్ వెళ్లే వాహనదారులు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఆ గ్రామాలలోకి వెళ్ళవద్దని సూచించారు. ఆ గ్రామాలకు వెళ్లే వారు ఖాతా వాగు ప్రవహించే ప్రదేశం నుండి కాక వేరే రూట్ నుండి వెళ్లాలని రూరల్ సిఐ శ్రీను తెలిపారు.





# చెరువులను రోడ్లను పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 28 ప్రతినిధి**

గత రెండు రోజుల నుండి విస్తృతంగా వర్షాలు పడడంతో వాగులు వంకలు చెరువులుఅలుగులు పోవడంతోరోడ్లపై నుండివర్షంనీరు పోవడంతోరోడ్లన్నీ ఎక్కడికక్కడరాకపోకలు బంద్ కావడంతోకొన్నిరోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేకొత్తప్రభాకర్ రెడ్డిముఖ్యంగా రైతులువ్యవసాయపొలాలకు వెళ్లే ముందుతగినజాగ్రత్తలుతీసుకోవాలనిఅవసరమైతేప్పబయటకురావద్దనితెలిపారు. మత్స్యకారులువేటకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలనుతీసుకోవాలని మత్స్యకారులకు తెలిపారు.రెండు రోజులపాటుమత్స్యకారులు కూడా బయటకువెళ్ళరాదని సూచించారు.. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలకు వాగులు, కాలువలు పొంగిపొర్లే ప్రమాదముంది. ప్రతి ఒక్కరుఇంట్లోనేఉండి, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ తగుజాగ్రత్తలు ఉండాలని ఆయన కోరారు



**నాన్న:** బాబు ఏం చేస్తున్నావ్ నాన్న.

**కొడుకు:** మన ఊళ్లో పిచ్చి నమ్మకాలన్నీ ఎక్కువైపోతున్నాయని ఇద్దరికీ లేఖ రాస్తున్నా నాన్న అంటాడు వెటకారంగా.!

**నాన్న:** అవునా ఏం లేఖ..?

**కొడుకు:** నేను ఏదో సాధిస్తాం అనుకుంటున్నా నీకు, ఎంతో సంపాదించేస్తానని అనుకుంటున్నా అమ్మకీ అనుమానం లేకుండా ఆరు రోజులు అడుక్కుతింటానని రాస్తున్న.

అది నీకు అవసరమా..?

**నాన్న:** వెధవ దానికి ఆ రోజులు దేనికి రా హ్యాపీగా ఇప్పుడే వెళ్లి అడుక్కుతిను.

**కొడుకు:** అంటే నేనంటే నీకు లెక్క లేదా నాన్న.?

**నాన్న:** లెక్కలు వచ్చే వాడిని లెక్క చేయాలి కానీ నీలా అక్కరకురాని పనుల గురించి ఆలోచించే వాడిని ఎందుకు లెక్క చేయాలి రా..?

**కొడుకు:** ఎప్పటికైనా నన్ను పనికొచ్చే వాడిలా చూడాలని లేదా నాన్న నీకు.?

**నాన్న:** ఎందుకు లేదు..! ఊరు బయట ఊర్లో కొత్త వాళ్ళు వస్తే మొరిగే కుక్కలు ఉంటాయి చూడు.ఆ కుక్కల్లో కుక్కలా చూడాలని ఉంది రా.

**కొడుకు:** ఛీ...! నేనంటే మీకు విలువ లేదు నేను ఇంట్లో నుండి వెళ్ళిపోతాను నాన్న.

**నాన్న:** సర్లే మంచిదిరా..! ఏ అర్ధరాత్రి గోడదూకి పారిపోతావ్ అనుకున్నా మొత్తానికి నువ్వే వెళ్లిపోతానని డిసైడ్ అయ్యావు అన్నమాట...!

**కొడుకు:** ఛీ..! ఛీ..! నన్ను ఇలా టార్చర్ చేసే బదులు నన్ను చంపేయడమే మంచిది.

**నాన్న:** వామ్మో చంపేయాలనుకుంటే ఆ చావుకైనా చావు వస్తాదేమో గాని నీకు మాత్రం చచ్చిన చావు రాదు రా..!

**కొడుకు:** అమ్మ చూడమ్మా.

**అమ్మ:** ఏమైంది నాన్న అంత గట్టిగా అరుస్తున్నావ్.?

**కొడుకు:** నాన్న చూడమ్మా పొద్దున్నే చంపాలని చూస్తున్నాడు.

**అమ్మ:** నాలుక లేని నా కొడుకుని చచ్చిపోమనడానికి మీకు మనసు ఎలా వచ్చిందండి.?

**నాన్న:** నాలుక లేదనుకుంటున్న వీడి గురించి మతిస్థిమితం లేకుండా మనమే మాట్లాడుకోవాలి.

**అమ్మ:** చెట్టు అంతా కొడుకును పట్టుకొని నానా మాటలు అంటారే...?

**నాన్న:** వీడు చెట్టంత కొడుకయ్యాడు అంటే మన ఇంటి ముందు చేత్తేరుకునే వాడు కూడా ఇంత చెత్తగా నీలా నమ్మడే...

**కొడుకు:** అయ్యో మీరు నన్ను ఏ జన్మలో అర్థం చేసుకోలేరులే.!?

**నాన్న:** ఈ జన్మలోనే అర్థం కాని నువ్వు మళ్ళీ వచ్చే జన్మలోనైనా అర్థం అవుతావు అనుకోవడం ఈ నీ జన్మకు పట్టిన వెర్రితనం రా..!

**అమ్మ:** చాలు లేండి..! పనిలేని పిచ్చివాడు రోడ్డు మీద వెళ్తున్న పదిమందిని ఆపి ప్రసాదం పెడతా ఆగండి, అయ్యవారు వస్తున్నారు అంతా మంచే చేస్తున్నారన్నట్టుంది మీరు చెప్పే మాటలు. జరగండి పిల్లాడికి కూడు పెట్టాలి.

**కొడుకు:** నాన్న ఎప్పుడైనా ఇంతే కదా అమ్మ మనం వెళ్లి తిందాం పదా..!

**నాన్న:** చూశారా జనులారా నిజం మాట్లాడితే ఆ నిజం ఎవరినైనా నిలువునా నిలబెట్టి తగలెట్టి నీటిలో ముంచేస్తుందంతే.